పత్తిచేల్లో విద్యార్థులు,వారి తల్లి దండ్రులతో మాట్లాడుతున్న అధికారులు

బడి బయట పిల్లల కోసం ప్రత్యేక కార్యాచరణ

- జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక

గద్వాల/గట్టు సెప్టెంబర్ 21: బడి బయట పిల్లలను పాఠశాలలో చేరేలా ప్రత్యేక కార్యాచరణ చేప ట్టినట్లు జిల్లా ఉపాధికల్పన అధికారి, గట్టు మండల ప్రత్యేక అధికారి ప్రియాంక అన్నారు. శనివారం కలెక్టర్ ఆదేశాల మేరకు గట్టు, కేటీదొడ్డి మండలాల్లో ఉపాధ్యాయులతో కలిసి పత్తి పొలాల్లో పర్యటించి తల్లిదండ్రులకు వారి పిల్లలను బడికి పంపాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గట్టు, కేటీదొడ్డి మండలాల్లో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లకుండా కాటన్ సీడ్ పనులకు వెళ్లడంతో డ్రాపౌట్ పెరు గతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలన్నారు. అనంతరం ఆలూర్‌లో టీచర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. కేటీదొడ్డి మండలంలో జెడ్పీ హెచ్‌ఎస్ కొండాపూర్‌లో 21మంది డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి వారికి అవగాహన కల్పించి తరగతులకు వచ్చేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అప్జల్, తాసీల్దార్ సరితా రాణి, ఎంపీడీవో చెన్నయ్య, ఎంఈవోలు నర్సింహ, సురేశ్, అధికారులు హంపయ్య, వెంకటేశ్వరరావు, ఎస్తేర్‌రాణి, నాగరాజు, మురళీధర్, వెంకటేశ్వరరావు, ఎంవీ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్ విద్యార్థులకు కౌన్సెలింగ్

కేటీదొడ్డి, సెప్టెంబర్ 21 : కలెక్టర్ సంతోష్‌కుమార్ ఆదేశాల మేరకు పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్ తగ్గించడానికి కొండాపురం గ్రామంలో ఎంఈవో సురేశ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు పత్తి చేనులకు వెళ్లి విద్యార్థులకు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. పిల్లలను పనిలో పెట్ట కూడదని ఇలాచేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ ఆఫీసర్ హంపయ్య, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఉపాధ్యాయులు సురేందర్, గోపాల్, ఎంపీఎఫ్ కిరణ్, రఘు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN .NO: 111 OF 2024
BETWEEN:
M/S. NEESTHAM CHITS (P) LTD., NAGARKURNOOL BRANCH.,
Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **NGFL-03/50** ....DISPUTANT
AND
1.M. Bhagya Lakshmi, W/o. M. Damoder, aged 31 years, R/o. H.No. 1-10, Upper Street, Thapeta Morsu, Gattu Mandal, Jogulamba-Gadwal District-509129.
2. Maldakal Gajendra Goud, S/o. Ramanjaneyulu Goud, aged 32 years, R/o. H.No. 1-2/1, B.C. Colony, Aragidda Villege, Gattu Mandal, Jogulamba-Gadwal District-509132., Occ: SGT Teacher, Emp No. 1759132, O/o. Primary School Mannanoor, Dharoor Mandal, Jogulamba-Gadwal District.
3.M. Damodhar Goud, S/o. Ramanjaneyulu Goud, aged 38 years, R/o. H.No. 4-44, B.C. Colony, Aragidda Villege, Gattu Mandal, Jogulamba-Gadwal District-509132., Occ: SGT Teacher, Emp No. 1759679, O/o. Primary School Obulonipally, Dharoor Mandal, Jogulamba-Gadwal District.
4.Kothinti Shiva Kumar, S/o. K. Abraham, aged 33 years, R/o. H.No. 8-123, Dharoor Villege & Mandal, Jogulamba-Gadwal District-509125., Occ: SGT Teacher, Emp No. 1759665, O/o. MPPS School Pathapalem, Kaloor thimman Doddi Mandal, Jogulamba-Gadwal District. .....OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 1,96,520-00** the same is posted to Date: 28-09-2024 for your appearance before the office of **Deputy Registrar of Chits/ Arbitrator, Mahaboobnagar District, H.No.7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office.,** at 11-30 AM., If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
VADYALA SRINIVAS REDDY, Advocate
(2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. Cell: 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR MAHABOOBNAGAR DISTRICT AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN .No: 107 OF 2024
BETWEEN:
M/S. NEESTHAM CHITS (P) LTD., GADWAL BRANCH.,
Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **GDGL-02/34** ...DISPUTANT
AND
1. Bhaskar Garidi, S/o. Garidi Ramulu, aged 45 years, R/o. Plot No. 133, 2nd Railway Gate, Gadwal, Jogulamba-Gadwal District-509125.
2. Bhagya Laxmi Garidi, W/o. Garidi Bhaskar, aged 39 years, R/o. Plot No.133, 2nd Railway Gate, Gadwal, Jogulamba - Gadwal District-509125. ....OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.1,96,820-00** the same is posted to Date: **28-09-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office.,** at 11-30 AM., If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
VADYALA SRINIVAS REDDY,Advocate
(2241/2000), 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN .NO: 108 OF 2024
BETWEEN:
M/S. NEESTHAM CHITS (P) LTD., WANAPATHY BRANCH.,
Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **WPGL-02/33** ...DISPUTANT
AND
1.Gounikadi Ramachandraiah, S/o. Chinnaiah, aged 35 years, R/o. Thatipamula Villege, Pebbair Mandal, Wanaparthy District-509120.
2.Veeraswamy Anke, S/o. Narasimha, aged 31 years, R/o. H.No. 3-55, Thatipamula Villege, Pebbair Mandal, Wanaparthy District-509120., Occ: AR Police Constable, ARPC No. 2979, O/o. Reserve Police Head QTRS, Wanaparthy.
3. Gangadhar Muntha, S/o. Bhagavanthu, aged 37 years, R/o. H.No. 3-42, Veepanagandla Villege & Mandal, Wanaparthy District-509105., Occ: AR Police Constable, ARPC No. 2996, O/o. Reserve Police Head QTRS, Wanaparthy.
4. Malle Prakash, S/o. Malle Gaddaiah, aged 32 years, R/o. H.No. 3-89, Thatipamula Villege, Pebbair Mandal, Wanaparthy District-509120., Occ: Business, ...OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 3,98,297-00** the same is posted to Date: **28-09-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/ Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office.,** at 11-30 AM., If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
VADYALA SRINIVAS REDDY, Advocate
(2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR
MAHABOOBNAGAR DISTRICT: AT: MAHABOOBNAGAR.
ARB CLAIM PETN .NO: 104 OF 2024
BETWEEN:
M/S. NEESTHAM CHITS (P) LTD., MAHABUBNAGAR BRANCH.,
Represented by its Authorised Signatory Senior Manager Sri. V. Pandu, **MBIL1/25** .....DISPUTANT
AND
1. Rathlavath Rajashekar, S/o. R. Badru Naik, aged 38 years, R/o. H.No. 5-111, Nagarlabanda Thanda, Veepanagandla Mandal, Wanaparthy District-509105., Occ: Home Gaurd, HG No. 672, O/o. Reserve Inspector, Home Gaurds, Wanaparthy.
2. Pathlavath Laxman, S/o. Mathya, aged 44 years, R/o. 7-41/A, Mukkidigundam Villege, Kollapur Mandal, Wanaparthy District-509102., Occ: SGT Teacher, Emp No. 1734604, O/o. UPS School, Pamireddypally, Peddamandadi Mandal, Wanaparthy District.
3. G. Srinivasulu, S/o. Sayanna, aged 51 years, R/o. H.No. 45-51/1, Ward No. 25, KDR Nagar, Wanaparthy-509103., Occ: Police Constable, PC No. 6505, O/o. Zonal Inspector of Police, Intelligence Dept, Wanaparthy.
4. Shanthanna, S/o. Pedda Masanna, aged 49 years, R/o. H.No. 1-47, Alwala Villege, Peddamandadi Mandal, Wanaparthy District-509103., Occ: School Asst Teacher, Emp No. 1723180, O/o. ZPHS School, Buddaram, Gopalpet Mandal, Wanaparthy District.
5. B.C. Yellaiah, S/o. Sailu, aged 52 years, R/o. H.No. 41-225/5/A, Ward No. 18, Teacher's Colony, Wanaparthy -509103., Occ: Head Constable, Emp No. 1724070, O/o. Supdt 'B' Section, 10th Bn. TSSP, Beechpally, Jogulamba-Gadwal District. ....OPPONENTS
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs. 5,63,195-00** the same is posted to Date: **28-09-2024** for your appearance before the office of **Deputy Registrar of Chits/Arbitrator, Mahaboobnagar District, H.No. 7-5-108/2/A, Venkateshwara Colony, Mahaboobnagar, at: District Registration Office.,** at 11-30 AM., If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR)
VADYALA SRINIVAS REDDY, Advocate
(2241/2000) 9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME
★I, K.DURGA, D/o. K.Venkatesh, 19 years, H.No. 18-141, Sanjay Nagar Colony, Nagarkurnool Mandal & Dist., T.S-509 209 (wrong DOB 01-01-2005) shall henceforth be known as KALWALA KANAKA DURGA MAHALAXMI, D/o. Kalwala Venkatesh, 19 years (as per SSC Memo Marks correct DOB: 31-12-2005).
NT-1317

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఆయిల్‌పాం సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 21 : జిల్లాలో ఆయిల్‌పాం సాగు విస్తీర్ణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులకు కలెక్టర్ సంతోష్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఆయిల్‌పాం సాగుపై శనివారం ఉద్యాన వన, వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయిల్ పాం తోటల పెంపక విస్తీర్ణం పెంచడానికి అధికారులు సమన్వయంతో పనిచే యాలన్నారు. జిల్లాలో 10వేల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగుచేయడానికి లక్ష్యం నిర్ణయించగా ప్రస్తుతం 6,500ఎకరాల్లో సాగుచేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. మరో 4వేల ఎకరాల్లో సాగు చేసేందుకు రైతులను ప్రోత్సహించాలని తద్వారా జిల్లాలో ఆయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు. దీని ద్వారా స్థానిక రైతులకు మార్కెటింగ్ సౌకర్యాలు మెరుగుపడతాయన్నారు. ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి వారికి అవగాహన కల్పించి తగిన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. సాగు ప్రక్రియ సబ్సిడీలతో సహా అన్ని వివరాలు రైతులకు వివరించాలన్నారు. ఆయిల్ పాం సాగు ప్రారంభ దశలో ఉన్నప్పుడు అంతర పంటలను సాగు చేసి ఆదాయన్ని పొందవచ్చని విషయాన్ని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు వివరించాలన్నారు. బ్యాంకర్లు రైతులకు అవసరమైన రుణాలు సబ్సిడీలు అందజేయాలని సూచించారు. గ్రామీణాభివృద్ధి సంస్థ కూడా భాగస్వామిగా పనిచేసి మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద ఆయిల్ పాం సాగును ప్రోత్సహించేందుకు సహకారం అందించాలన్నారు. ఆయిల్ పాం సాగులో ప్రభుత్వం నాలుగేండ్లపాటు ఏడాదికి రూ.2,100 రైతులకు అందజేస్తుందన్నారు. డ్రిప్ పరికరాలపై ఎస్సీ, ఎస్టీ రైతులకు100శాతం రాయితీ, బీసీ వెనుకబడిన తరగతులకు 90శాతం రాయితీ, ఓసీ రైతులకు 80 శాతం రాయితీ ఇస్తారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ రైతులు 10 శాతం, ఓసీ రైతులు 20 శాతం వాటా చెల్లించడంతోపాటు12శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఉద్యాన, వ్యవసాయశాఖ అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఉద్యానవన అధికారి అక్బర్‌బాషా, వ్యవసాయశాఖ అధికారి సక్రి యానాయక్, ఎల్‌డీఎం అయ్య పుల్లెడ్డి పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

పెబ్బేరు, సెప్టెంబర్ 21: పెబ్బేరు మండలం రంగాపురం సమీపంలో శనివారం జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు బోరెల్లి గ్రామానికి చెందిన రాకేశ్ (23) తన స్నేహితుడు మధుతో కలిసి పెబ్బేరు వైపు బైక్‌పై వస్తుండగా వెనుక నుంచి వచ్చిన డీసీఎం ఢీకొట్టింది. ప్రమాదంలో రాకేశ్ అక్కడికక్కడే మృతిచెందగా, మధు గాయాలతో బయటపడ్డాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై హరిప్రసాదరెడ్డి తెలిపారు.

మహిళ ఆదృశ్యం

ఖిల్లాఘణపురం, సెప్టెంబర్ 21 : మండలంలోని మానాజీపేట గ్రామానికి చెందిన మహిళ ఆదృశ్యమైన ఘటన శనివారం చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన కొండయ్య, సూర్యమ్మ దంపతుల కూతురు జ్యోతిని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన మల్లికార్జున్‌కు ఇచ్చి పెండ్లి చేశారు. వీరికి ఏడేండ్ల కూతురు ఉంది. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న గొడవలు కావడంతో జ్యోతి 6నెలల కిందట తన పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటుందని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. మల్లికార్జున్ కూతురు తన వద్దే ఉంచుకొని కాపురానికి తీసుకెళ్లకుండా విడాకుల కోసం కోర్టులో కేసు పెట్టాడన్నారు. దీంతో మనస్తాపానికి గురైన జ్యోతి ఈనెల 17న ఉదయం 9గంటల సమయంలో ఎవరికీ చెప్పకుండా ఎక్కడికో వెళ్లి పోయిందని, చుట్టుపక్కల, బంధువుల వద్ద ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు చెప్పారు.

హార్టికల్చర్ పంటల పరిశీలన

మల్దకల్, సెప్టెంబర్ 21 : మండలంలోని విఠలాపురం గ్రామంలో హార్టికల్చర్ విభాగంలో సాగు చేస్తున్న మామిడి తోట, జామతోటలను డీఆర్‌డీవో నర్సింగరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలను చేశారు. పాదులలో పిచ్చి మొక్కలు లేకుండా చూసు కోవాలి, ఎప్పటికప్పుడు చెట్టు చుట్టు మట్టిని లూజ చేయాలి, మంచి ఎరువులు వేయాలని, నీళ్లు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసులు, ఎంపీడీవో ఆంజనేయులు, ఈసీ నాగరాజ్, ఏపీఎం నరహరి, టీఏ ప్రమీల, పీఏ రామకృష్ణ, ఎఫ్ఏ దేవన్న పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

వడ్డేపల్లి, సెప్టెంబర్ 21: పంచాయతీ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ డిమాండ్ చేశారు. శనివారం శాంతినగర్‌లో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలల తరబడి గ్రామ పంచాయతీ వర్కర్లకు వేతనాలు ఇవ్వకుండా ఉంటే వారి జీవితాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. వెంటనే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పచ్చర్ల తిమ్మప్ప, శ్రీనివాసులు, మద్దిలేటి, మారెప్ప, దేవన్న, శంకర్, ప్రభుదాస్, గ్రామ పంచాయతీ వర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను పాఠశాలలకు పంపాలి

అయిజ, సెప్టెంబర్ 21 : విద్యార్థులను పాఠశాలలకు విధిగా పంపాలని హెచ్ఎం రాములు తల్లిదండ్రులను కోరారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థుల పాఠశాలల్లోని ప్రగతి పత్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యాభివృద్ధికి పాటుపడాలన్నారు.

ప్రైవేట్‌పాఠశాలలకు దీటుగా పనిచేయాలి

పాన్‌గల్, సెప్టెంబర్ 21: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలని అమ్మ ఆదర్శపాఠశాల చైర్మన్ చిట్టెమ్మ అన్నారు. మండలంలోని తెల్లరాళ్లపల్లి తండాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తండాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం 40మంది విద్యార్థులు ఉన్నారని, 150 మంది విద్యార్థుల వరకు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కురుమన్న, సోమ్లానాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో దొంగతనం

- కంప్యూటర్ చోరీ, ఇంగ్లిష్ ల్యాబ్ ధ్వంసం

ఆత్మకూరు, సెప్టెంబర్ 21: ఆత్మకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గుర్తుతెలియని దుండగులు ఇంగ్లిష్ ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్‌లో తాళం పగలగొట్టి చోరీచేశారు. ల్యాబ్‌లోని కంప్యూటర్‌ను ఎత్తుకెళ్లి, ల్యాబ్‌లోని విలువైన సామగ్రిని, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఇంగ్లిష్ ల్యాబ్‌ను ధ్వంసం చేశారు. ఈ ఘటనపై హెచ్ఎం బీరం విష్ణువర్ధన్ డ్డి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎస్సై నరేందర్ పాఠశాలను సందర్శించి కేసు నమోదుచేశారు. రూ.80వేల సామగ్రి నష్టం జరిగినట్లు ఇంగ్లిష్ ఉపాధ్యాయుడు సంతోష్‌కుమార్ తెలిపారు. క్లూస్ టీం పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశీలించాయి.

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న క్లూస్ టీం

దుండగులపై చర్యలు తీసుకోవాలి

ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21: ఐటీ టవర్ శంకుస్థాపన దిమ్మెను ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, నాయకులు శనివారం వనపర్తి రూరల్ ఎస్సైకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ కార్యదర్శి పలుస రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ రూ.22కోట్లతో ఐటీ టవర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 15రోజుల కిందట ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించడం, ప్రస్తుతం అది ధ్వంసం కావడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులే చేశారా, ఇతరులు ఎవరైనా చేశారా వారిని గుర్తించి చర్యలు తీసు కోవాలని పోలీసులను కోరారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి పలు అంశాలపై అవినీతి జరిగిందని ఆరోపిస్తే బీఆర్ఎస్ కార్యకర్త సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే కార్యకర్తను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి ఇబ్బందులకు గురిచేశారన్నారు. చేతనైతే అభివృద్ధి చేయాలని, శంకుస్థాపనలను ధ్వంసం చేసే సంస్కృతి వనపర్తిలో ఏ రాజకీయ పార్టీలో లేదని ప్రస్తుత పాలకుడు ధ్వంసం చేసే విధానాన్ని ప్రోత్సహించేలా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దోషులను కఠినంగా శిక్షించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అశోక్, సుధాకర్, చెన్నారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, గిరి, రహీం, హేమంత్, రాము, పాషా, శ్రీను ఉన్నారు.

కొండా లక్ష్మణ్‌బాపూజీ తెలంగాణకు స్ఫూర్తిదాయకం

అయిజ, సెప్టెంబర్ 21 : తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం తన జీవితకాలం పోరాడిన తొలితరం నేత కొండా లక్ష్మణ్‌బాపూజీ అని, ఆయన తెలంగాణకు నిత్యస్ఫూర్తి దాయకమని బీఆర్ఎస్వీ జిల్లా నేత కురువ పల్లయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ రాములుతో కలిసి పల్లయ్య నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని నర్సింహ కాలనీలో కొండా లక్ష్మణ్‌బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం అయిజ అఖిలపక్ష కమిటీ నాయకులు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు కృష్ణవర్ధన్, ఎండీ జహంగీర్ అలీ, నాగరాజు, శశిధర్‌రెడ్డి, రాజేందర్, రంగన్న, గాయత్రి, చలపతిరెడ్డి, బాలస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్వాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

గద్వాల పట్టణంలో..

గద్వాల, సెప్టెంబర్ 21 : నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన వీరుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలిసంఘం నాయకులు అన్నారు. తెలంగాణ జాతిపిత కొండాలక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పద్మశాలి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తొలి మలి దశ ఉద్యమంలో కీలక భూమిక పోషించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం తన చేనేత జౌళిశాఖ మంత్రి పదవిని తృణపాయంగా త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్, సేవా సంఘం అధ్యక్షుడు నామాల శ్రీకాంత్, సంఘం నాయకులు శాంతారాం, శ్రీనివాసులు, కుమార్, కరుణాకర్, రాఘవేంద్ర, బలరాం, రాము, యాదగిరి లక్ష్మణ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వనపర్తి పట్టణంలో

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 21: తెలంగాణ పితామహుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

జేఏసీ ఆధ్వర్యంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు రాజారాంప్రకాశ్, నాయకంటి నరసింహాశర్మ, బాలేమియా, యోసేపు, పరమేశ్వరాచారి, సత్యం, మాధవ చారి, రమేశ్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఉద్యాన కళాశాలలో ..

పెద్దమందడి, సెప్టెంబర్ 21 : ప్రజా పోరాటయోధుడు, దార్శనికుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా శనివారం మండలంలోని మోజర్ల ఉద్యాన కళాశాలలో ఘనంగా నివాళులర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.సైదయ్య ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ఆర్.పూర్ణిమ మిశ్ర